04ATP27.qxd:04ATP27.qxd 07/08/22 11:42 PM Page 1





ఖాసీంస్వాములకు చదివింపులు చేస్తున్న ముజావరు

## ఘణంగా ఖాసీంస్వామి చినసరిగెత్తు వేడుకలు

**బత్తలపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మొహరం ఉత్సవాలలో భాగంగా మండలం లోని పలు గ్రామాలలో ఖాసీంస్వాములకు చిన్నసరిగెత్తు వేడుకలు ఘణంగా నిర్వహించారు. శనివారం ముస్లింలు పానకాలు చదివించగా, రాత్రి హిందువులు పక్కీర్లుగా దీక్ష చేపట్టినట్లు ముజావర్లు తెలిపారు. మండలకేంద్రానికి చెందిన ఖాసీంస్వాములు ఆదివారం ఉదయం గ్రామోత్సవం అనంతరం మండలంలోని గంటాపురం, వేల్పుమడుగు,పోట్లమర్రి గ్రామాలకువెళ్లగా అక్కడి పీర్ల మకాన్‌ల వద్దన ప్రత్యేక చదివింపులు నిర్వహించనున్నారు. అనంతరం ఆయా గ్రామాల పీర్లను జలధి రోజున మండలకేంద్రంలో నిర్వహించే బేటీలకు రావాలని ఆహ్వానించనున్నట్లు తెలిపారు. మొహరం వేడుకల సందర్భంగా ఆయా గ్రామాలలో ఎటువంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ధర్మవరం రూరల్ సిఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ శ్రీహర్షలు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహింఏందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## గుండెపోటుతో మాజీ డీలర్ భర్త మృతి

### నివాళులర్పించిన వైకాపా నేతలు

**బత్తలపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మాజీ స్టోర్ డీలర్ భర్త గుండెపోటుతో మృతిచెందగా పలువురు వైకాపా నాయకులు నివాళులర్పించారు. మండల కేంద్రానికి చెందిన వైకాపా కార్యకర్త, మాజీ స్టోర్ డీలర్ భర్త వీరనారప్ప (40) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మండలకన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ఎంపిటిసి సభ్యులు కోటి నరేష్‌కుమార్, ఉప సర్పంచు కోటి గోపినాథ్, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, వైకాపా నాయకులు కోటి సురేష్‌కుమార్ తదితరులు వీరనారప్ప మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతునికి భార్య నాగవేణితో పాటు కుమారుడు, కుమార్తె వున్నారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న వైకాపా నేతలు

## రాలలీలల మాధవ్‌ను సస్పెండ్ చేయాలి..

### దిష్టిబొమ్మలను దహనం చేసిన తెదేపా శ్రేణులు

**పెనుకొండ ఆగస్టు06 ప్రభాత వార్త :** సభ్యసమాజం తలదించుకునేల మహిళలో అనభ్యకరంగా ప్రవర్తించిన యంపీ గోరంట్ల మాదవ్‌ను తక్షణం సస్పెండ్ చేయాలని తెలుగుదేశం శ్రేణులు డిమాండ్ చేశారు. శనివారం తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు బి.కె.పార్థసారథి ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌ల్లో మంత్రి అంబటిరాంబాబు,మాజీ మంత్రి అవంతిశ్రీనివాస్, గోరంట్ల మాదవ్‌ల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్బంగా మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, పల్లెరఘునాథ్‌రెడ్డి, బి.కెలు మాట్లాడుతూ బాధ్యతయుతమైన పదవిలో మహిళల పట్ల అత్యంత జుగుప్సకరంగా ప్రర్తించడం శోచనీయం అన్నారు. యంపీని వైకాపా వెనుకేసుకు వచ్చేందుకుచూడడం బాధకరంఅన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తక్షణం స్పందించి కఠిన చర్యలు తీకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబికాలక్ష్మినారాయణ,పూలనాగరాజు,రంగయ్య, పార్లమెంట్ మహిల అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు అనసూయ, పట్టణ కన్వీనర్ వాల్మీకి గాయత్రీ, మండల పార్టీ కన్వీనర్ సిద్దయ్య తదితరలు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



గోరంట్లమాదవ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న తెదేపా శ్రేణులు

## ఘనంగా మానుపాటి నవీన్ జన్మదిన వేడుకలు

**ధర్మవరం క్రైం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు మానుపాటి నవీన్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక లక్ష్మి చెన్నకేశవపురం పెద్దమ్మ స్వామి దేవాలయంలో మానుపాటి నవీన్ జన్మదిన వేడుకలు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మద్దిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు కోమేరి శ్రీనివాసులు మాట్లాడుతూ.. నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్‌కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎస్టీలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసే దిశగా మానుపాటి నవీన్ నపిచేస్తారని తెలిపారు. ఎస్టీల సమస్యలను పరిష్కరించడంలో తాము ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. ఎస్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుజ్జల రామకృష్ణ, దేవరకొండరామకృష్ణ, వీరితోపాటు గుజ్జల వెంకటరాముడు, గుజ్జల నాగేంద్ర, సాకే శ్రీనివాసులు, సాకే రామాంజినేయులు, గంగయ్య, తిరుపాల్‌నాయక్, లక్ష్మన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు డ్యాంలోకి దూకి వ్యక్తి గల్లంతు

### - గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు, ఫైర్ సిబ్బంది

**రామగిరి, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మండలంలోని అప్పర్‌పెన్నార్ డ్యాంలోకి మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఓ వ్యక్తి దూకి గల్లంతయ్యాడు. ఎస్ఐ జనార్ధన్ నాయుడు తెలిపిన వివరాల మేరకు డ్యాం పక్కనే గల పెదయ్యగారి కొట్టాలకు చెందిన శేఖర్ (38) శనివారం మధ్యాహ్నం డ్యాంకులో దూకి గల్లంతయ్యాడన్నారు. మద్యం సేవించినట్లు స్థానికులు చెబుతున్నారని ఎస్ఐ తెలిపారు. ఒక్క సారి డ్యాంలోకి దూకి ఈదుకుంటూ వచ్చి రెండవ సారి దూకి గల్లంతయ్యాడన్నారు. రెండవ డ్యాంలోకి దూకి తిరిగి ఒడ్డుకి చేరలేక కాపాడమని పిలిచాడు. అయితే గేట్లు తెరిచి ఉండటం, అధికంగా నీరు ఉండటంతో ఎవరు రక్షించడానికి సాహసం చేయలేకపోయారన్నారు. దీంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారన్నారు. అక్కడికి పోలీసులతోపాటు ఫైర్ సిబ్బంది కూడా డ్యాంలోకి వచ్చి గాలింపు చర్యలు చేపట్టారన్నారు. రాత్రి 7 గంటలైనా గల్లంతైన శేఖర్ దొరకలేదన్నారు. ఇంకా గాలింపు చేపడుతున్నామని, అయితే గల్లంతైన శేఖర్‌కు భార్య కొన్నేళ్ల క్రితం చనిపోయింది. కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యులందరూ డ్యాం వద్ద శేఖర్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు.



డ్యాంలో గల్లంతైన వ్యక్తి కోసం గాలిస్తున్న దృశ్యం

## హర్‌ఘర్ తిరంగాపై ర్యాలీ

**అగళి, ఆగస్టు 6 ప్రభాతవార్త :** ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆగస్టు 2 నుంచి 15వ తేది వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. అందులో భాగంగా పంచాయితీ కార్యదర్శి వేణు, వాలెంటీర్లు సచివాలయ సిబ్బంది అగళి పుర వీధుల గుండా ర్యాలీనిర్వహించి ఆగస్టు 13 నుంచి 15వ తేది వరకు ప్రతి ఇంటిపైనా మువ్వన్నెల జెండా ఎగురవేయాలని తెలియజేశారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది

## ఆదర్శ పాఠశాల, కెజిబివి హాస్టల్‌ను తనిఖీ చేసిన తహశీల్దారు



ఆదర్శ పాఠశాలను తనిఖీ చేస్తున్న తహశీల్దారు

**అగళి, ఆగస్టు 6 ప్రభాతవార్త :** గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో అప్రమత్తమైన తహశీల్దారు జీలాని, విఆర్ఓలు దొడ్డయ్య, నరసింహామూర్తి, ఆర్ఐ సర్వేయర్లతో కూడిన బృందం అగళి వెనుకబడిన తరగతుల హాస్టల్‌ను పరిశీలించి విద్యార్థులకు మంచి మేనూను అందించాలని వార్డెన్ బాషాకు సూచించారు. అదే విధంగా వార్డెన్ వినోద, ప్రిన్సిపాల్ చక్రధర్‌తో కలిసి హాస్టల్‌తోపాటు భవనాలను పరిశీలించారు. వర్షానికి ఏమైనా గదులు డ్యామేజ్ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మంచి భోజనం అందించాలని తెలిపారు. అదే విధంగా కెజిబివి పాఠశాలను ఎస్ఓ నాగరత్నతో కలిసి పరిశీలించి, మేనూ ప్రకారం అందించాలని సూచించారు.



హాస్టల్‌ను పరిశీలిస్తున్న తహశీల్దారు, సిబ్బంది

## ఘనంగా శనిమహాత్ముని ఉత్సవం

**అగళి, ఆగస్టు 6 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అగళిలో వెలిసిన శనిమహాత్మ స్వామి తోటదప్ప (శివుడు) సీతా రామాంజినేయ స్వామి, ఆంజినేయ స్వామి ఉత్సవం శ్రావణ శనివారాన్ని పురస్కరించుకుని ఘనంగా జిరగింది. స్వాముల మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. శ్రావణ శనివారం కావడంతో విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయ మండలి వారు గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.



ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

## గుప్తనిధుల వేటగాళ్ళు అరెస్ట్

**కొత్తచెరువు, ఆగస్టు 06, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంగంపల్లి సమీపంలోని పొలాల్లో గుప్త నిధుల వేటలో ఉన్న ఐదు మందిని శనివారం స్థానిక ఎస్ఐ కె.ఎం. లింగన్న అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. వంగంపల్లి గ్రామంలో గుప్త నిధుల కోసం త్రవ్వకాలు జరుపుతున్నారన్న సమాచారం రావడంతో తన సిబ్బంది వంగంపల్లి పరిసర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తుండగా అగ్రహారం శివయ్యకు చెందిన బీడుభూమిలో గుప్తనిధుల కొరకు జెసిబి సహాయంతో త్రవ్వుతున్న నాగిరెడ్డిపల్లి గ్రామస్తుడు వెంకటేష్‌తో పాటు హైదరాబాద్‌కు చెందిన మరో 5 మందిని, జెసిబి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి జెసిబి మరియు రెండు కార్లు, స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లింగన్న తెలియజేశారు.



పోలీసుల అదుపులో ఉన్న జెసిబి, రెండు కార్లు దృశ్యం

## గోరంట్ల మాధవ్ దిష్టిబొమ్మ దగ్ధం



దిష్టి బొమ్మ దగ్ధం చేస్తున్న కమ్మసామాజిక వర్గం నేతలు

**పుట్టపర్తిటౌన్, ఆగస్టు 06, ప్రభాతవార్త :** తాను తప్పు చేసి కమ్మ సామాజిక వర్గం చేసిన కుట్ర అని హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ దిష్టిబొమ్మను కమ్మసామాజిక వర్గం నాయకులు దగ్ధం చేశారు. శనివారం హనుమాన్ సర్కిల్‌లో దిష్టిబొమ్మను కాల్చి నిరసన తెలుపుతూ, వెంటనే గోరంట్ల మాధవ్‌ను ఎంపి పదవి నుండి బర్తరఫ్ చేయాలని, డిమాండ్ చేశారు. సిగ్గు లజ్జా లేకుండా గోరంట్ల మాధవ్ చేసిన పనికి సభ్య సమాజం ఛీదరించుకుంటున్నదని, ఇది కమ్మవారి కుట్రఅని ప్రకటించడం క్షమించరాని విషయమన్నారు. తక్షణం తమ సామాజిక వర్గంకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్ నాయుడు, చెన్నకేశవులు, మురారి, గంగాద్రి, సూరి, శుభచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బిజెపి

### -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**పుట్టపర్తిటౌన్, ఆగస్టు 06, ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. శ్రీసత్యసాయి జిల్లా ప్రథమ సిపిఐ మహాసభలో పాల్గొనడానికి ఆయన పుట్టపర్తి విచ్చేశారు. ఆ పార్టీకార్యాలయం నుండి హనుమాన్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ జరిగిన బహిరంగ సభలో రామకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు నెరవేర్చలేదని, తామేదో చేశామని చెప్పి నాయకులు గొప్పలు చెబుతున్నారని, ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రోలవరం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులు కూడా ఇవ్వలేదని, అమరావతి నిర్మాణానికి సహకరించలేదని, రాయపట్నం పోర్టు, విశాఖ రైల్వే జోన్, కడప జింక్ ఫ్యాక్టర్ ఏర్పాటు చేయలేదని నిలదీశారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో దళితులకు రక్షణ కరువైందని, దౌర్జన్యాలు, అరాచకాలు పెరిగిపోయాయన్నారు. ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రంలో నెలకొల్పిన పాపాన పోలేదని, సంక్షేమం ముసుగులో ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి 8న విజయవాడలో అన్ని పార్టీలు, ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామని, ఈ నెల 26, 27, 28వ తేదీలలో రాష్ట్ర సిపిఐ మహాసభలు విశాఖలో నిర్వహించి భవిష్యత్ కార్యక్రమాలు రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.జె.సత్యనారాయణ మూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, అనంతపురం జిల్లా కార్యదర్శి జాఫర్, మల్లికార్జున, నామకోలు కాటమయ్య, జింక చలపతి, ఆంజనేయులు, మధు, వేమనారాయణ తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

## 8న సచివాలయంలో తమ్మిడేపల్లిలో గడపగడప కార్య క్రమం

**అమరాపురం ఆగస్టు 6 ప్రభాతవార్త :** మండల పరిధిలో తమ్మిడేపల్లి సచివాలయం -1 పరిధిలో 8వ తేదీ సోమవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్య క్రమాన్ని ఎంపిపి ఈరన్న, జెడ్పీటీసీ స్వారక్క నరసింహామూర్తి, వైస్ ఎంపీపీలు కృష్ణమూర్తి, లలితమ్మ, సర్పంచ్ సదానందగౌడ తెలిపారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర ఎమ్మెల్యే డాక్టర్, తిప్పేస్వామి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిన విచ్చేస్తున్నట్లు కావునా స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు, వైకాపా నాయకులు తరలిరావాలని వారు పిలుపు నిచ్చారు.

## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో విద్యుత్ సేవలు- ఏఈ చాంద్‌బాషా,

**అమరాపురం, ఆగస్టు 6 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి విద్యుత్ సేవలను అందిస్తావని నూతన బాధ్యతలు స్వీకరించిన ఏఈ చాంద్‌బాషా తెలిపారు. ఈసందర్బంగా ఏఈకు స్థానిక విద్యుత్ సిబ్బందితోపాటు లైనింగ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణదాస్, లైన్‌మెన్‌లు నాగరాజు, రాము, క్రాంతి, మధుసూదన్ తదితరులు ఘనంగా సన్మానించారు. ప్రజలు కూడా విదు ్యత్ బకాయిలను సక్రమంగా చెల్లించి విద్యుత్ సేవలను పొందడానికి కృషి చేయాలనీ ఏఈ పేర్కొన్నారు.



ఏఈను సన్మానిస్తున్న దృశ్యం

## పెండింగ్ కేసులను త్వరిత గతిన పూర్తి చేయండి

### -సీఐ. నాగరాజు రావు

**అమరావురం, ఆగస్టు 6 (ప్రభాతవార్త) :** అమరావురం పోలీసు స్టేషన్ పరిధిలో పెండింగ్ లోనున్న కేసులను త్వరిత గతిన పూర్తి చేయాలని సిఐ. నాగరాజు రావు సూచించారు. శనివారం పలు రికార్డులను ఆకస్మింగా తనిఖీ చేసి పెండింగ్ కేసులపై అదే విధంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రజలు పట్ల తీసుకోవాలి ్సన జాగ్రత్తలు ఏఎస్ఐ డోనాసింగ్, రామాంజినేయులు, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేసులకు తగు సూచనలు అందజేశారు. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో చెరువులు, కుంటల్లోకి నీరు చేరడంతోపాటు మరవలు, వాగులు పారుతుండటం ద్వారా ప్రజలు నీటి పరివాహాక ప్రాంతానికి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలను నీటి కుంటలు, వాగు ప్రాంతాలకు వెళ్లనివ్వకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక వర్షాల వల్ల ప్రజలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటే తక్షణమే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్య క్రమంలో కానిస్టేబుల్ ప్రభాకర్, రఫీక్, అన్వేష్ పోతన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పోలీసు సిబ్బందికి సూచలను ఇస్తున్న సీఐ

## ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించండి

### - నత్తనడకన సాగుతున్న నాడు నేడు పనులప అసంతృప్తి

**అమరావురం, ఆగస్టు 6 (ప్రభాతవార్త) :** మండల కేంద్రంలో 2 4 గంటల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినా కనీసం వసతులు కరువైనట్లు అన్నీ మౌళిక వసతులు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం నాడు-నేడు కింద నిధులు మంజూరు చేసినా పనులు మాత్రం పనులు నత్తనడకన సాగుతుండడం నేటికి పనులు ఎక్కడిక్కడే నిలిచిపోవడం పట్ల ప్రజా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అమరాపురం పీహెచ్‌సీనీ జెడ్పిటీసీ స్వారక్క నరసింహామూర్తి, ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, నాయకులు రంజీత్, సదానందగౌడ్ పర్యవేక్షణ చేసారు. ఈసందర్బంగా పీహెచ్‌సీలోని పలు సమస్యలను సిబ్బంది ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుడం జరిగింది. పీహెచ్‌సీతోపాటు డాక్టర్, నర్సు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు, అదే విధంగా 108 వాహనాన్ని పీహెచ్‌సీకి కేటాయించినా అప్పుడప్పుడూ మొరాయిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని. గతంలో ప్రతినిత్యం 500 దాకా ఓపి వచ్చేదని నేడు సక్రమంగా వైద్య సేవలు అందక తగ్గిపోతున్నట్లు ఎంపీపీ, జెడ్పీటీసీ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోనూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతోపాటు ప్రత్యేకంగా వైద్య, ఆరోగ్య శిబిరాలను ఏరా ్టు చేసి గ్రామాల్లో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందజేయాలన్నారు. పీహెచ్‌సీలో ఉన్న సమస్యలను మడకశిర ఎమ్మెల్యే డా. తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఆసుపత్రిని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

## బిడ్డకు తల్లిపాలు ఇవ్వడంతోనే ఇరువురికీ ఆరోగ్యం

### -ప్రాజెక్టు డైరెక్టర్ రెడ్డిరమణమ్మ

**కొత్తచెరువు, ఆగస్టు 06, ప్రభాతవార్త :** ప్రసవం తరువాత బాలింతలు బిడ్డలకు తల్లి పాలు పట్టడం తో ద్వారానే తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, తల్లిపాలు ముద్దు, డబ్బా పాలు వద్దు అంటూ ఐడిసడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ రెడ్డి రమణమ్మ గర్భిణీలు, బాలింతలకు సూచించారు. శనివారం మండల పరిధిలోని మామిళ్ళకుంటగ్రామంలో ఆర్‌డిటి స్కూల్ నందు తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీసత్యసాయి జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ రెడ్డి రమణమ్మ, సిడిపిఓ జి.శాంత లక్ష్మిలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రాజెక్టు డైరెక్టర్ రెడ్డి రమణమ్మ మాట్లాడుతూ, ప్రసవం అనంతరం బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తప్పనిసరిగా తాపిచడం ద్వారా మొదటి టీకా ఇచ్చినట్లు ఉంటుందన్నారు. తల్లిపాలకు ఎన్నిసార్లైనా బిడ్డకు పట్టవచ్చని, కనీసం ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు బిడ్డకు తల్లిపాలను ఇవ్వవచ్చన్నారు. అలాకాకుండా డబ్బాలు పాలు పడితే బిడ్డలో వ్యాధినిరోధక శక్తి తగ్గడంతో పాటు, తల్లులకు రొమ్ముక్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. అనరతం 30 మంది గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. 11 మందికి చీరలు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల పిండివంటలను, సహజసిద్ధంగా దొరికే ఆకుకూరలను, కూరగాయలను స్టాల్స్ రూపంలో ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య కో ఆర్డినేటర్ మహేష్, లోచర్ల సర్పంచ్ గంగమ్మ కుమారుడు నారాయణస్వామి, ఐసిడిఎస్ సూపర్ వైజర్‌లు పుష్ప, సుజాత, అరుణ, అనూరాధ, కొత్తచెరువు, పుట్టపర్తి, బుక్కపట్నం మండలాలకు చెందిన గర్భిణీలు, బాలింతలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రాజెక్టు డైరెక్టర్ రెడ్డి రమణమ్మ



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న దృశ్యం



హాజరైన అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, ఆశావర్కర్లు దృశ్యం

## ఎంపి గోరంట్ల మాధవ్‌ను వెంటనే సస్పెండు చేయాలి

### -ఉమామహేశ్వరనాయుడు



అంబేద్కర్ విగ్రహం వద్ద గోరంట్ల మాధవ్‌ను సస్పెండు చేయాలని రాస్తారోకో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు

**కళ్యాణదుర్గం, ఆగస్టు 6 ప్రభాతవార్త**

సభ్యసమాజం తలదించుకునేలానే కాకుండా మహిళలను అవమానించేలా న్యూడ్ వీడియోలు సాంఘిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంఘటనలో ప్రధాన వ్యక్తి, పార్లమెంటు సభ్యుడుగా ఉన్న గోరంట్ల మాధవ్‌ను వెంటనే పార్టీ నుండి సస్పెండు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు డిమాండ్ చేసారు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్ నుండి గోరంట్ల మాధవ్ చిత్రపటాలతో తెలుగుమహిళలతో కలసి ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. గోరంట్ల మాదవ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో విరమచించుకుని గోరంట్ల మాధవ్ చిత్రపటానికి పాదరక్షలతో కొడుతూ నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి నారాయణస్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి తలారి సత్యప్ప, పట్టణకన్వీనర్ మురళి, వడ్డే నాగరాజు, కామక్కపల్లి నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అంబులెన్సు డ్రైవరు మృతి

**కళ్యాణదుర్గం, ఆగస్టు 6 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పోలీస్ సర్కిల్ పరిధిలోని బెళుగుప్ప మండలం కాలువపల్లి గ్రామం వద్ద అనంతపురం వైపు నుండి కళ్యాణదుర్గం వస్తున్న 108 అంబులెన్సు ఎదురుగా వస్తున్న టమోట బాక్సులు తీసుకుని అనంతపురం వైపు వెళుతున్న బొలోరే వాహనం వేగంగా ఢీకొన్న సంఘటనలో అంబులెన్సు డ్రైవరు నాగరాజు (33) అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు, ఈ సంఘటనలోనే 108 టెక్నీషియన్ మహేష్ తీవ్రగాయాలతో అనంతపురం ప్రభుత్వ అసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.అయితే బొలోరో వాహనంలోని వారికి ఎలాంటి గాయాలు కాకుండా బయటపడటం విశేషం. మృతి చెందిన 108 అంబులెన్సు డ్రైవరు నాగరాజు బెళుగుప్ప మండలం గంగవరం గ్రామానికి చెందిన వ్యక్తి కాగా, రాయదుర్గం పరిధిలోని గుమ్మగట్ట అరోగ్యకేంద్రానికి చెందిన అంబులెన్సులో విదులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.





కాలువపల్లి వద్ద రోడ్డు ప్రమాదానికి గురైన 108 అంబులెన్సు



ప్రమాదంలో మృతి చెందిన డ్రైవరు నాగరాజు

## కర్నాటక మద్యం స్వాధీనం - ఒకరు అరెస్ట్

**హిందూపురం టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

అక్రమంగా కర్నాటక మద్యాన్ని తరలిస్తున్న హిందూపురం పట్టణానికి చెందిన కిష్టప్ప అనే వ్యక్తిని హిందూపురం రెండవ పట్టణ పోలీసులు పోచనపల్లి సమీపంలో అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 130 మద్య ం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రెండవ పట్టణ సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.



మద్యం చూపుతున్న పోలీసులు

## పందులు పట్టివేత

**హిందూపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త**

పట్టణంలో శనివారం దాదాపు వంద పందులను పట్టివేసినట్లు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. పులివెందుల నుండి పందులు పట్టేవారిని పిలిపించి పట్టణంలోని వార్డుల్లో తిరుగుతున్న పందులను పట్టి తరలించినట్లు కమీషనర్ తెలిపారు.



పందులు పడుతున్న దృశ్యం

05ATP06.qxd:05ATP06.qxd 07/08/22 11:31 PM Page 1



# ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి



స్వామివారి దర్శనం చేసుకుంటున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**నల్లచెరువు, ఆగస్టు 6, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాస రెండవ శనివారం సందర్భంగా కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దుశాలువతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసంలో శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి వారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు భక్తిశ్రద్దలతో, గట్టి నమ్మకం వస్తారని, ఇక్కడ ఉన్న పాలబావి, భక్తుల కోర్కెలు తీర్చే మొక్కులు, స్వామివారి ప్రమాణాలు విశేషం అన్నారు. ఈ భక్తజన సందోహ నడుమ స్వామివారి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ యనమల ఆనంద్‌రెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, సోమురెడ్డి, సర్పంచ్‌లు సమీవుళ్ళా, శ్రీనాథ్‌రెడ్డి, హైటెక్ రమణ, బట్టి హైదర్‌వలి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్‌సిపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 6, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ట్రూఅప్ పేరుతో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ఆర్‌సిపి మండల కార్యదర్శి మున్నా ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ట్రూఅప్ విద్యుత్ చార్జీలు పెనుభారం కానున్నాయన్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, ఆర్టీసి చార్జీల పెంపు విలవిలాడుతున్నారన్నారు. మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందాన విద్యుత్ చార్జీలు పెంచి నడ్డివిరుస్తున్నారన్నారు. తక్షణం పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి రామచంద్ర, నాయకులు వెంకటరాముడు, వెంకటరమణ, వెంకటేష్, రాజమ్మ, అంజినమ్మ, లక్ష్మన్న, శంకరప్ప, టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు అంజినప్పలు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకర్‌లో తరలిస్తున్న గుట్కా, మద్యం స్వాధీనం

6 ఓడిసి 2 : మద్యం వివరాలు వెల్లడిస్తున్న సిఐ, ఎస్సైలు

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 6, ప్రభాతవార్త**

వాటర్ ట్యాంకర్‌లో అక్రమంగా తరలిస్తున్న గుటా ్క, కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని సుబ్బరామిరెడ్డి అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సిఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మహమ్మదాబాద్ క్రాస్‌లో శనివారం ఎస్సై గోపి తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తున్నారన్నారు. కాగా బెంగళూరు వైపు నుండి కడపకు వెళుతున్న వాటర్ ట్యాంకర్‌ను తనిఖీ చేయగా అందులో 46 సంచుల్లో రూ.92850 విలువ గల గుట్కా ప్యాకెట్లు, ప్రముఖ కంపెనీలకు చెందిన 97 కర్ణాటక మద్యం బాటిళ్లను గుర్తించారన్నారు. మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న కడప జిల్లాకు చెందిన సుబ్బరామిరెడ్డిని అదుపులోకి తీసుకుని మద్యం, గుట్కాను స్వాధీనం చేసుకుని ట్రాక్టర్‌ను సీజ్ చేసి నిందితున్ని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ ఈ సందర్భంగా వెల్లడించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా కర్నాటక మద్యం తరలిస్తూ పట్టుపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుళ్లు వెంకటేష్, అల్లాబకష్, కానిస్టేబుళ్ల అస్లాంబాష, కిరణ్‌కుమార్‌రెడ్డి, కోలా అంజి, రమేష్, నరేష్, అంజిలు పాల్గొన్నారు.

## ఎన్‌ఈపీ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ఉద్యమం

- ఏఐడీఎస్‌ఓచే సంతకాల సేకరణ

విద్యార్థుల సభలో ప్రసంగిస్తున్న ఏఐడీఎస్‌ఓ నాయకులు



ప్రమోద్, సౌమ్య తదితరులు

**బళ్లారి, ఆగస్టు06, ప్రభాతవార్త**

ఎన్‌ఈపీ-2020 వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఒక కోటి సంతకాల సేకరణ అభియాన్‌కు బళ్లారి, విజయనగర జిల్లాల్లో ఇప్పటికే 1.62 లక్షల మంది సంతకాల సేకరించిన విద్యార్థులతో ఏఐడీఎస్‌ఓ నాయకులు సభ జరిపారు. జిల్లా సమితి కార్యాలయంలో ఎన్‌ఈపీ వ్యతిరేకిస్తూ సార్వజనిక విద్యా భ్యాసాన్ని కాపాడలంటూ దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు ఉభయ జిల్లాల్లోనూ సంతకాల సేకరణ చురుగ్గా జరుగుతున్నదని, ఇది విజయవంతమయ్యేందుకు విద్యార్థులు కృషి చేయాలని ఏఐడీఎస్‌ఓ ఉపాధ్యక్షుడు ఎన్.ప్రమోద్ తెలిపారు. మే 1వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ ఉద్యమం 150 రోజుల వరకు జరుగుతుందని, అఖిలభారతసమితి నాయకత్వంలో ఉద్యమం జరుగుతుందన్నారు. జిల్లా అధ్యక్షుడు రవికిరణ్, ఉపాధ్యక్షురాలు జె.సౌమ్య, కె.ఈరన్న, కంబళి మంజునాథ్, ఎం.శాంతి, అనుపమ, సిద్ధూ, నిహారిక తదితర వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు మేయర్‌చే డీడీల వితరణ

**బళ్లారి, ఆగస్టు06, ప్రభాతవార్త**



ప్రజలకు మేయర్ ఎం.రాజేశ్వరి, నారాభరత్‌రెడ్డిలు డీడీలు వితరణ చేస్తున్నప్పటి దృశ్యం

కర్ణాటక మురికివాడల అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు మంజూరైన హక్కు పత్రాలు, బ్యాంకుల ద్వారా సబ్సిడీ సహాయ ధనం డీడీలను నగర మేయర్ ఎం.రాజేశ్వరి సుబ్బరాయుడు శనివారంనాడు అందజేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన లబ్ధిదారులకు రూ.2 వేలు, జనరల్, ఓబీసీ, ఇతరవర్గాలకు చెందిన లబ్ధిదారులకు రూ.4 వేలు చొప్పున బ్యాంకుల ద్వారా చెల్లించే డీడీలను మేయర్ అందజేశారు. స్థానిక కార్పొరేటర్ వి.శ్రీనివాసులుమించు, కాంగ్రెస్ యువ నాయకుడు భరత్‌రెడ్డిల నేతృత్వంలో 15వ వార్డు ఇందిరానగర్‌లో ఎన్నికైన లబ్ధిదారులకు ఈ డీడీలు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందజేసిన ఈ నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని చెప్పారు.

## మోకాళ్లపై నిలబడి నిరసన దీక్షలు

నిరసన తెలుపుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు



**తాడిపత్రిటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త**

ఎస్‌సి వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ నాయకులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట 18వ రోజు మోకాళ్లపై నిలబడి నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పెద్దిరాజు మాదిగ మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణకు పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ నెల 20నుండి ఆగస్టు 12వతేదీ వరకు ఈ నిరసన దీక్షలు కొనసాగిస్తామని ఆయన తెలియచేశారు. బిజెపి ప్రభుత్వం రాకముందు మా ప్రభుత్వం వస్తే వందరోజుల్లో ఎస్‌సి వర్గీకరణ చేపడతామని హామి ఇవ్వడం జరిగిందని, బిజెపి ప్రభుత్వం వచ్చి 8 సంవత్సరాలు కావస్తున్నా మౌనం పాటించడం తగదన్నారు. ఇప్పటికైనా శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు గురుశంకర్, బాలచంద్రుడు, సివి రవి, కంబగిరిరాముడు, పాపారాయుడు, మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, దేవి, నారాయణమ్మ, అశ్విని పాల్గొన్నారు.

## సార్వజనికుల నుంచి సమస్యలను ఆలకించిన జిల్లా మంత్రి శ్రీరాములు

తన నివాసంలో ప్రజల నుంచి సమస్యలను ఆలకించి



పరిష్కరిస్తున్న జిల్లా మంత్రి బి.శ్రీరాములు

**బళ్లారి, ఆగస్టు06, ప్రభాతవార్త**

రాష్ట్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి, ఎస్టీవర్గాల సంక్షేమశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.శ్రీరాములు తన నివాసంలో జనతాదర్శనం ఏర్పాటు చేసి వివిధ చోట్ల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఆలకించారు. ఇటీవల కురిసిన వర్షాలకు తమ గ్రామాల్లో ఇళ్లలోకి వరదనీరు చేరడంతో ఇంట్లోని వస్తువులు, ధాన్యాలు, బియ్యం తదితర సామగ్రి తడిచిపోయిందని తాలుకాలోని వై.కగ్గల్, ఇబ్రహీంపుర, కొత్తమోకా తదితర చోట్ల నుంచి వచ్చిన ప్రజలు మంత్రికి తెలపగా, అక్కడే హాజరైన జిల్లా పౌరసరఫరాశాఖ అధికారులకు సమాచారం తెలిపిన మంత్రి, వారికి తక్షణమే ఆహార కిట్లను అందజేయాలని, ఇతర పరిహార చర్యలను రెవెన్యూశాఖ అధికారులు కూడా చేపట్టాలని సూచించారు. అలాగే అతివృష్టికి తమ పంట పొలాలన్నీ నీట మునిగాయని, వ్యవసాయ అధికారులకు తెలపగా క్షేత్ర పరిశీలనకు రావడంలో జాప్యం చేస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంత్రి సంబంధిత అధికారుల్ని పిలిచి ఏమాత్రం ఆలస్యం చేయకుండా వర్షాలకు దెబ్బతిన్న పంటలను తక్షణమే పరిశీలన జరిపి పంట నష్టపరిహారం అందజేయాలని, లేనిపక్షంలో అధికారులపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడేదిలేదని మంత్రి శ్రీరాములు హెచ్చరించారు. పలువురి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన మంత్రి శ్రీరాములు ఆయా సంబంధితశాఖలకు సమస్యలను పరిష్కరించేందుకు సిఫారసు చేస్తామని హామీ ఇచ్చారు. ఇదే సందర్భంలో నగరంలోని ఫుట్‌పాత్ వ్యాపారులతో చర్చించిన మంత్రి, ట్రాఫిక్ పోలీసులు తమపై అనవసరంగా కేసులు పెడుతున్నారని, తాము వాడుకునే తక్కెడలు, మైకులు తీసుకెళ్తున్నారని, జరిమానాలు విధిస్తున్నారని, రూ.500 చొప్పున తమ నుంచి జరిమానా విధిస్తున్నామని, తామెలా వ్యాపారం చేసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకురాగా, జిల్లా ఎస్పీతో మాట్లాడి పోలీసుల నుంచి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంలో బళ్లారి ఎమ్మెల్యే సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బళ్లారి కొండపై చిరుత కలకలం...

- భయాందోళనలో కొండ కింది ప్రాంతాల ప్రజలు....

అటవీశాఖ అధికారులచే కూంబింగ్

**బళ్లారి, ఆగస్టు06, ప్రభాతవార్త**

బళ్లారి కొండపై కనిపించిన చిరుత



నగరం నడిమధ్యలో ఇన్‌ఫెంటరీ రోడ్డులో ఉన్న కొండలో నాలుగైదు రోజులుగా చిరుత సంచారం కలకలం రేపింది. జనారణ్యంలోకి ఎలా వచ్చిందో ఏమో నగరం మధ్యలో గల కొండపై ఒక చిరుతపులి తిష్టవేసి ఉండడం స్థానికులు చూసి భయాందోళన చెందారు. తక్షణమే యువకులు పలువురు స్థానికులు సెల్‌ఫోన్‌లలో చిత్రీకరించి దృశ్యాలను సోషల్‌మీడియాలో పెట్టడంతో వందలాదిమంది జనం కొండ వద్దకు చేరి చిరుత రాక కోసం ఎదురుచూస్తూ వేచి ఉండడం కనిపించింది. ఎప్పుడు చిరుత కనిపిస్తుందా అని ఎదురుచూస్తూ సెల్‌ఫోన్‌లలో చిత్రీకరించేందుకు జనం ఎగబడడంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీలకు పని పెట్టారు. సమాచారం తెలుసుకుని స్థలానికి చేరుకున్న అటవీశాఖ అధికారులు, సిబ్బంది చిరుత సంచరించేచోట బోను తీసుకొచ్చి సిద్ధంగా ఉంచారు. అయితే జనం సందడి ఉండడంతో అటవీశాఖ అధికారులు గుమిగూడిన జనాన్ని పంపివేయాలని, లేకపోతే తాము చిరుతను పట్టుకోలేమని చెప్పడంతో మరింత సంఖ్యలో పోలీసులు కొండ వద్దకు చేరుకుని గుమిగూడిన జనాన్ని చెదరగొట్టారు. నాలుగైదు రోజులుగా చిరుత కనిపిస్తున్నదని, కొండ కింద నివసిస్తున్న సంజయ్‌గాంధీనగర్, దేవీనగర్, నాగులకెరె, కోటప్రాంతంలోని ప్రజలు పోలీసులకు తెలిపారు. కొండ మీదికి పిల్లల్ని ఎవరూ పంపకూడదని, ఇతరులెవరూ కూడా రాత్రిపూట బయటకు రాకూడదని మైకులో చెబుతూ ప్రజల్ని పోలీసులు అప్రమత్తం చేస్తుండడం కనిపించింది. కౌల్‌బజార్ పోలీస్‌స్టేషన్ సీఐ వాసుకుమార్ నేతృత్వంలో ఏఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్ తదితర పోలీసు సిబ్బంది స్థలంలోనే తిష్టవేసి ప్రజలను బయటకు రాకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా అటవీశాఖ అధికారులు కొండచుట్టూ మూడు బృందాలుగా విడిపోయి చిరుతను పట్టేందుకు కూంబింగ్ ఆపరేషన్ కార్యాచరణ ప్రారంభించారు. చిరుత సంచారాన్ని డ్రోన్ కెమెరాల ద్వారా చిత్రీకరించి సంచరించే చోట బోను ఉంచారు. అవసరమైతే మరో దిక్కున బోనును ఆదివారంనాడు ఏర్పాటు చేస్తామని స్థానికులు ఒంటరిగా ఎవరూ బయట సంచరించకూడదని హెచ్చరికలు జారీ చేశారు.

## సచివాలయం ఉద్యోగులు యూనిఫామ్ ధరించి విధులకు హాజరు కావాలి

-డిప్యూటి కలెక్టర్ కేశవనాయుడు



రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటి కలెక్టర్

**పుట్లూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త**

సచివాలయం ఉద్యోగులు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించి విధులకు హాజరు కావాలని డిప్యూటి కలెక్టర్ కేశవనాయుడు సచివాలయం ఉద్యోగులను ఆదేశించారు. మండలంలోని పుట్లూరు, తక్కళ్లపల్లి, గ్రామ సచివాలయాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, హాజరుపట్టిక పరిశీలించారు. విధుల్లో యూనిఫామ్ ధరించని, హాజరుపట్టికలో సంతకాలు చేయని ఉద్యోగులకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఎంపిడిఒ యోగానందరెడ్డిని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయం ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ప్రజలకు అందుబాటులో వుంటూ సమస్యలను పరిష్కరించాలన్నారు. అంతేకాకుండా ఈ క్రాప్‌బుకింగ్ విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా చేయాలని ఆయన ఆదేశించారు.

## పనిచేయకుంటే..గుత్తేదారున్ని మార్చండి..!



ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తున్న మహిళలు

**తాడిపత్రి, ప్రభాతవార్త**

ప్రమాదకరంగా మారిన విద్యుత్తు ఇనుప స్తంభాలను మార్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పనిచేయని గుత్తేదారున్ని మార్చాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శనివారం పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా యాడికి మండలం కూర్మాజిపేటలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో చాలా చోట్ల ఇనుప విద్యుత్తు స్తంభాలున్నాయని, వాటి వల్ల విద్యుదాఘాతానికి గురవుతున్నామని పలువురు గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనిపోయారు. దీనికి ఆయన స్పందిస్తూ పనిచేయని గుత్తేదారున్ని ఎందుకు కొనసాగిస్తున్నారని, విద్యుత్తు శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి సదరు గుత్తేదారున్ని తొలగించి పనిచేయగలిగే వారికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. త్వరలోనే స్తంభాలను తొలగించి సాధారణ స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీనిచ్చారు.

## ఎబివిపి తాడిపత్రి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన కమిటీ ఎన్నిక

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త**



కమిటీని ఎన్నుకున్న దృశ్యం

పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎబివిపి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కన్వీనర్ అఖిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కళాశాల అధ్యక్షునిగా మనోజ్, కార్యదర్శిగా వెంకటకార్తీక్, ఉపాధ్యక్షునిగా భాను, సహాయ కార్యదర్శిగా సందీప్, కార్యవర్గసభ్యులుగా ఉదయ్, నరేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎబివిపి నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ కళాశాల ప్రతి ఒక్క విద్యారంగ సమస్యలపై ఖచ్చితంగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పలకలు పంపిణీ

**యాడికి, ఆగస్టు 6 ప్రభాతవార్త**



పలకలు అందచేస్తున్న దృశ్యం

మండలంలోని వేములపాడు-2 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఎన్.తిమ్మాపురం గ్రామానికి చెందిన శివరామిరెడ్డి శనివారం పలకలు పంపిణీ చేశారు. ఆజాదీకా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పలకలు అందచేశారు. ఈ సందర్భంగా దాత, ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా విద్యార్థులకు దేశ నాయకులు చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్ర, ప్రసన్నలక్ష్మి, దాత శివరామిరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ ఆదినారాయణ పాల్గొన్నారు.

## కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



క్రైమ్ సమావేశంలో మాట్లాడుతున్న సిఐ రామకృష్ణ

**యాడికి, ఆగస్టు 6 ప్రభాతవార్త**

సర్కిల్ పరిధిలో పెండింగ్‌లో వున్న కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్ఐలకు పామిడి రూరల్ సిఐ రామకృష్ణ సూచించారు. యాడికి సర్కిల్ కార్యాలయంలో శనివారం క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. యాడికి, పెద్దవడుగూరు, పెద్దపప్పూరు ఎస్ఐలు వెంకటేశ్వరులు, రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ రికార్డులు, పాత కేసులను పరిశీలించారు. ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల నడవడికపై నిఘా ఉంచాలని, గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో ప్రజలు వుండేలా చూడాలని సూచించారు. అలాగే మొహరం సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.

## వేడుకగా గడపగడప కార్యక్రమం

**యాడికి, ఆగస్టు 6 ప్రభాతవార్త**



లబ్దిదారురాలికి పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గడపగడప కార్యక్రమం యాడికిలో వేడుకగా సాగుతోంది. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. శనివారం మండలంలోని కూర్మాజిపేటలో గడపగడప కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి నవరత్నాలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా అందిన మొత్తాన్ని ఇంటింటికి వెళ్లి ప్రతి లబ్దిదారునికి వివరిస్తూ వచ్చారు. పలుచోట్ల చిన్నారులను ఎత్తుకుని వారి తల్లిదండ్రులతో ఎమ్మెల్యే యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామ సమస్యలపై ఆరా తీశారు. పలు సమస్యలను పరిష్కరించారు. సర్పంచు తలారి అరుణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు భోగాతి బ్రహ్మానందరెడ్డి, తలారి నాగేష్, సంజీవులు, రషీద్ పాల్గొన్నారు.

## మిద్దె శ్రీరామిరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**తాడిపత్రిరూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త**



పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

మండలంలోని కావేటి సముద్రం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త మిద్దె శ్రీరామిరెడ్డి, మిద్దె సంజీవరెడ్డి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శనివారం పరామర్శించారు. మిద్దె శ్రీరామిరెడ్డి, మిద్దె సంజీవరెడ్డి మాతృమూర్తి మిద్దె రంగమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కావేటిసముద్రం గ్రామానికి చేరుకుని మిద్దె రంగమ్మ భౌతికదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

## కందికాపులలో గ్రామసభ



గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త**

మండలంలోని కందికాపుల గ్రామంలో సర్పంచు శివరామయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. అంతేకాకుండా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు అర్హులా అనర్హులా అనే విషయంపై చర్చించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజనా పథకానికి సంబంధించి పంచాయతీలో 30మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని వారిలో అర్హులు, అనర్హులను ఎంపిక చేశారు. ఈ పథకానికి అర్హులు కావాలంటే గతంలో ప్రభుత్వ పక్కా ఇళ్లు, ఆర్డీటి ద్వారా ఇళ్లు మంజూరు అయినా అనర్హులు అన్నారు. అంతేకాకుండా 7.5 ఎకరాల మెట్ట, 5 ఎకరాల ఖరీఫ్, రబీలో పంటలు పండించే రైతులు మాత్రమే అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హర్షవర్ధన్‌రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ రామచంద్ర, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**యల్లనూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త**



బహుమతి అందచేస్తున్న తహశీల్దార్

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో శనివారం ఆజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమాన్ని ఎస్ఒ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ రమాదేవి, ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. పాఠశాలలో బాలికలకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్న కార్యక్రమం పేరు ఆజాదీకా అమృత్ మహోత్సవం అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన బాలికలకు తహశీల్దార్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.

## ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌పై ర్యాలీ



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

**యాడికి, ఆగస్టు 6 ప్రభాతవార్త**

ఆజాదీకా అమృత్ మహోత్సవంపై మండలంలోని పెద్దపేట గ్రామంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. శివశక్తి గ్రామైక్య సంఘం విఒఎ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ అమృత్ మహోత్సవంపై వివరించారు. ప్రతి ఇంటిపై తిరంగా పతాకాన్ని ఎగురవేయాలని, ఓ పండుగ వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు జయలక్ష్మి, సత్యదేవి, నాగరాజు, సిసి రామాంజినేయులు, వాలంటీర్ రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురిపై కేసు నమోదు

**పుట్లూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త**

మండలంలోని జంగంరెడ్డిపేట గ్రామంలో పొలంగట్టుకు సంబంధించి గొడవపడిన విషయంలో కాటుమయ్య, వీరాంజినేయులు కుమారుడు రాంచరణ్ ఇరువురు గాయపడ్డారు. ఇరువురి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.

